విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక









చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు శనివారం 18-10-2025 సంపుటి : 11 సంచిక : 247 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## పీ4లో భాగస్వాములవ్వండి.. పేదరికాన్ని నిర్మూలించండి: చంద్రబాబు




అమరావతి, అక్టోబర్ 17: పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు (శుక్రవారం) అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

చంద్రబాబు ట్వీట్..'ఈరోజు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడం. స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం: పవన్ కల్యాణ్



అమరావతి, అక్టోబరు17 : రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా 'సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఖీఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## ప్రధాని మోదీ పర్యటన సక్సెస్..

### అధికారులకు సీఎం చంద్రబాబు ప్రశంసలు



అమరావతి, అక్టోబరు17 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ( వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రధాని ఏపీలో నాలుగోసారి జరిపిన పర్యటనలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పుకొచ్చారు.వీటిల్లో కర్నూలులో నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఉద్ఘాటించారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రధాని మోదీ సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని పేర్కొన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని తెలిపారు. జీఎస్టీ నెల రోజుల పాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యం: బీసీ సంఘాలు




విజయవాడ, అక్టోబర్ 17: బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు ఈరోజు (శుక్రవారం) కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. పార్లమెంట్లో బీసీ సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి (ు బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బడ్జెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## రాయవరం పేలుడు ఘటనపై విచారణ కమిటీ కీలక వ్యాఖ్యలు

కోనసీమ జిల్లా రాయవరంలోని గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటన సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. దీనిపై విచారణ కమిటీ కూడా ఏర్పాటు అయింది. తాజాగా ఈ కమిటీలోని సభ్యులు సురేష్ కీలక కామెంట్స్ చేశారు. రాయవరంలో పేలుడు ఘటనపై విచారణ చేపట్టామని ఆయన తెలిపారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..' బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై రెవిన్యూ, పోలీస్, అగ్నిమాపకశాఖ, కార్మిక శాఖ అదికారులను విచారణ చేశాం. పేలుడు సంబవించిన గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ కు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అన్ని అనుమతులు ఉన్నాయి. ప్రమాదం జరిగిన ముందు అంటే గత నెల 26 వతేదిన ఈ బాణాసంచా కేం)ద్రంలో తనిఖీలు జరిగాయి.

## నితీష్‌తో అమిత్‌షా భేటీ.. మొదటి విడత నామినేషన్లకు ఇవాళే చివరిరోజు



పాట్నా: కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్‌షా శుక్రవారంనాడు పాట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో అమిత్‌షా, నితీష్ భేటీ ప్రాధాన్యత సంచరి ంచుకుం ది.జాతీయ ప్రజాస్వామ్య కూటమి బిహార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు వెళ్తోందని అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరి ంచారు. ఎన్నికల ప్రచారానికి కూడా ఆయనే సారథ్యం వహిస్తారని చెప్పారు. గతంలో జేపీ ఉద్యమంలోనూ, ఎమర్జెన్సీలోనూ పాల్గొన్న ప్రముఖ నేతల్లో కుమార్ ఒకరని ప్రశంసించారు. రాష్ట్రాల్లో కానీ, కేంద్రంలో కానీ పూర్తి మెజారిటీతో తాము ఎప్పుడు గెలిచినా సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతుంటామని, భాగస్వామ్య పార్టీలను ఎప్పుడూ గౌరవిస్తుంటామని చెప్పారు. ఈసారి కూడా అలాగే జరుగుతుందని తెలిపారు.

**ఎన్డీయే సీట్ల** షేరింగ్ ఫార్ములాఎన్డీయే సీట్ల పంపకాల ఫార్ములా ప్రకారం బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లలో పోటీ చేస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి జితన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యూలర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చెరో ఆరు సీట్లలో పోటీ చేస్తున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 సీట్లలో పోటీ చేస్తోంది. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## మెడికల్ కాలేజీలను పీపీపీతో చేస్తే తప్పేంటి?

### : మంత్రి సత్యకుమార్



విజయవాడ, అక్టోబర్ 17: పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు.ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం

అమరావతి, అక్టోబరు17 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారని ఉద్ఘాటించారు. ఇవాళ(గురువారం) తిరువూర్‌లో మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం దీపావళి శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు. తాజాగా రూ.1,100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇదే ఏడాది జనవరిలో మరో రూ.1000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 16 నెలల్లోనే నిర్వాసితులకు రూ.2,100 కోట్లు తమ ప్రభుత్వంలో విడుదల చేశామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీలోని సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు

# సంపాదకీయం

శనివారం 18-10-2025

## బంగారం ధరలకు కళ్లెమెప్పుడు

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు. అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరిగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది. రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు, ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు

న్యూఢిల్లీ, అక్టోబరు 17, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం. అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది. రేర్ ఎర్త్ మెటల్స్‌లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి. టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది. అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్‌లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడంతో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్‌కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించగలగడం. చైనా "టెక్నాలజీ ఆయుధం"గా రేర్ ఎర్త్‌ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో అమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్‌లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా "సైలెంట్ వెపన్" ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి. రేర్ ఎర్త్ యుద్ధం కేవలం మినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా కొత్త అవకాశాల సరిహద్దులో నిలిచాయి.

# కొండా పదవికి ఎసరు



హైదరాబాద్, అక్టోబరు 17, కొండా సురేఖ మంత్రిపదవికి ఎసరు వచ్చింది. ఆమెను తప్పించేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలతోపాటు కొండ సురేఖ కూడా సన్నిహితుల వద్ద ఇలాంటి కామెంట్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి నుంచి ఆమె వివాదాల్లో ఇరుక్కోవడం తర్వాత ప్రభుత్వం వాటిని సమర్థించుకోవడం సాధారణంగా మారింది. ఇప్పటి వరకు ఎక్కువ వివాదాల్లో ఇరుక్కున్న మంత్రిగా కొండా సురేఖ పేరు పొందారు. కేటీఆర్, నాగార్జున ఫ్యామిలీ ఇష్యూలపై మాట్లాడటం, తర్వాత ఓ ప్రైవేటు పార్టీలో మందు గురించి మాట్లాడటం, తోటి మంత్రులతో గిల్లికజ్జాలు, ఇలా వివిధ రకాలైన వివాదాల్లో ఇరుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వెలుగు చూసిన వివాదం మరింత రచ్చకెక్కింది. ఎకంగా ఓ కంపెనీ ప్రతినిధులను గన్‌తో బెదిరించిన వ్యక్తికి వంతపాడుతూ కాపాడే ప్రయత్నం చేయడంతో ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. మొదటి నుంచి వివాదాల మంత్రిగా ఉన్న కొండా సురేఖపై మొత్తం మంత్రిమండలే గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే దీనిపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసి తప్పించాలని చూస్తున్నారు. బుధవారం నుంచి ఓఎస్‌డీ చుట్టూ రాజుకున్న వివాదంలో ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ మరింత కాక రేపాయి. ఏకంగా టెండర్ల పేర్లతో, సెటిల్మెంట్ల పేర్లతో దోపిడీ జరుగుతుంది అని సిట్టింగ్ మినిస్టర్ కూతురే కామెంట్స్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సీఎం అనుచరుడు రోహిణ్ రెడ్డి దందాలు చేస్తున్నారని, సీఎం బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి గురించి, రేవంత్ అంతర్గత విషయాలపై సుస్మిత బహిరంగంగా మీడియా ముందు విమర్శలు చేశారు. వీటన్నింటిపై గుర్రుగా ముఖ్యమంత్రి ఇంకా కొండా సురేఖను కొనసాగిస్తే వాటికి సమ్మతించినట్టు అవుతుందని భావిస్తున్నారట. అందుకే ఆమెను తప్పించేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. మేడారం పనుల టెండర్లతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత పీక్స్ వెళ్లింది. అప్పటి నుంచి ముఖ్యమంత్రి మీటింగ్స్‌కు కొండా సురేఖ దూరంగా ఉంటున్నారు. ఇవాళ కేబినెట్‌కు వస్తారో రారో కూడా తెలియడం లేదు. అందుకే ఇంత గ్యాప్ వచ్చిన తర్వాత టీంగా పని చేయడం కష్టమని సీఎం సన్నిహితులు చెబుతున్నారు. కొండా సురేఖను తప్పించేందుకు అధిష్ఠానం ఓకే చెబుతుందా లేదా అన్నది మాత్రం అనుమానంగా ఉంది. అసలే బీసీల కోసం పోరాడుతున్న పార్టీగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. ఈ టైంలో ఓ బీసీ మహిళను తప్పిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనేది బేరీజు వేసుకుంటున్నారు. దీనికి కౌంటర్‌గా ఏం చేయాలనే విషయంపై చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అసలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మరోవైపు లోకల్ బాడీ ఎన్నికల వేళ కొండా సురేఖపై తీసుకునే నిర్ణయం పార్టీకి ఇబ్బంది లేకుండా ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. అసలే కోర్టు వివాదాలతో బీసీ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసనలు చేపడుతున్నారు. ఈ టైంలో ఈ నిర్ణయం తీసుకుంటే వచ్చే పరిణామాలపై సమాలోచనలు జరుపుతున్నారు. సురేఖతో పార్టీ పెద్దలు మాట్లాడి ఆమెకు స్వతహాగా తప్పుకునేలా కూడా ఒప్పించే ఛాన్స్ ఉందని అంటున్నారు. తనపై తన అనుచరులపై ఆరోపణలు వచ్చినందుకు అవి నిర్ధారణ అయ్యే వరకు పదవికి దూరంగా ఉంటానని చెప్పే ఆస్కారం లేకపోలేదని, దీని వల్ల రెండు వర్గాలను కూల్ చేసినట్టు అవుతుందని కూడా పార్టీలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది.

# బర్తరఫ్ తప్పదా...

వరంగల్, అక్టోబరు 17, మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి ప్రభుత్వం లాంఛనాలు పూర్తి చేస్తోంది. దీనికి సంబంధించిన ముందస్తు సంకేతాలు అన్నీ కనిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులెవరూ కొండా సురేఖకు రిపోర్టు చేయవద్దని.. ఆమె అధీనం వల్ల ఉన్న ఫైల్స్ అన్నీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో మంత్రులకు ప్రోటోకాల్ ప్రకారం ఇచ్చే భద్రతను కూడా తొలగించారు. వరంగల్ తో పాటు హైదరాబాద్ లో కూడా కొండా సురేఖ ఇళ్ల వద్ద భద్రతను తొలగించారు. మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తున్నట్లుగా సమాచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కార్యాలయానికి పంపించారని తెలుస్తోంది. కొండా సురేఖ వ్యవహారం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి.. ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించేందుకు అనుమతి తీసుకున్నారు ఇప్పటికే ఆమె విషయంలో ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు హైకమాండ్ వద్ద ఉన్నాయి. పార్టీ నేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఫిర్యాదు చేశారని చెబుతున్నారు. తరచూ వివాదంలో ఇరుక్కుంటున్న కొండా సురేఖకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మేడారం జాతర అభివృద్ధి పనుల నుంచి దేవాదాయ శాఖ నుంచి తప్పించింది. మేడారంలో అభివృద్ధి పనులను ఆర్ అండ్ బి శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పనులను దగ్గరుండి నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యాల కల్పన విషయంలో దేవాదాయ శాఖకు అంత సాంకేతికత లేదని భావించిన ప్రభుత్వం ఈ పనులను రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మేడారం జాతర పనులలో ఇక దేవాదాయ శాఖకు సంబంధం లేదు. ఇక రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలోనే మేడారం పనులు జరగనున్నాయి... అంతా ఆర్ అండ్ బి మాత్రమే చూసుకునేలా ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర కు సంబంధించి అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం 101 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ పనుల టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మనుషులకు ఇచ్చారని, తమ శాఖ పరిధిలోని అంశమైనా తమను పట్టించుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని కొండా కుటుంబీకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వివాదం చెలరేగింది. కొండా మురళి పొంగులేటి పై హైకమాండ్ కు ఫిర్యాదు చేయడంతో పాటు మేడారం పనుల పరిశీలనకు మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం కూడా రాజకీయంగా చర్చకు దారి తీసింది... దీంతో ప్రభుత్వం మేడారంలో అభివృద్ధి పనులను పర్యవేక్షణ బాధ్యత రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు కొండా సురేఖ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి. ఇప్పటికే కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ను సస్పెండ్ చేయడమే కాకుండా తాజాగా తీసుకున్న నిర్ణయంతో కొండా సురేఖకు చెక్ పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు కనపడుతుంది. ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేలందరూ ఏకమై కొండా సురేఖ వ్యవహార శైలికి వ్యతిరేకంగా అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారు. తరచూ ఏదో ఒక ఘటనతో పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిని కొండా కుటుంబానికి రేవంత్ రెడ్డి ఒకింత చెక్ పెట్టేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.

## కరెంట్ పోల్ కు ఢీకొన్న కారు

### మంటల్లో దగ్ధం..ప్రయాణికులు సురక్షితం

పెద్దపల్లి, రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి మంచిర్యాలకు వెళ్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. మంటల్లో కారు పూర్తిగా కాలిపోయింది. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేసారు. పోలీసులు ఘటనపై ప్రమాదంపై విచారణ చేపట్టారు.

# నైరుతి తిరోగమనం..

### ఈశాన్యపు ఆగమనంఆ జిల్లాలకు భారీ వర్ష సూచ



ముంబై, అక్టోబరు 17, ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, కర్ణాటక, కేరళ పాండిచ్చేరిలో ప్రభావం చూపించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దక్షిణ కోస్తా తీరం వెంబడి 35-45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఏపీలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని సమాచారం. మరోవైపు తెలంగాణ లోని నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. అలాగే మరి కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. కాగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల సమయంలో వాగులు, చెరువులు, కాల్వల దగ్గరికి వెళ్లరాదని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## లంచం తీసుకుంటూ దొరికిన డీఐజీ..

### రహస్య స్థావరంలో బయటపడ్డ ఆస్తుల గుట్టు!

ఛండీఘడ్, అక్టోబరు 17, రూ. 8 లక్షల లంచం తీసుకుంటుండగా ఓ డిఐజితో పాటు ఒక ప్రైవేట్ వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది. అరెస్టయిన ఐపీఎస్ అధికారి 2009 బ్యాచ్ కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డిఐజి ఇల్లు, ఇతర ప్రాంగణాలలో జరిగిన దాడులలో సిబిఐ అనేక విలాసవంతమైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. సీబీఐ తెలిపిన ప్రకారం, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను పరిష్కరించేందుకు బదులుగా ఒక వ్యాపారవేత్త నుండి పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్ డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్ రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేశారు. తదుపరి పోలీసు చర్యలు తీసుకోకుండా ఉన్నాడని, చట్టవిరుద్ధమైన నెలవారీ చెల్లింపులు కూడా చేయాలని డిఐజి డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి నుంచి ఫిర్యాదు అందిన తర్వాత అక్టోబర్ 16న సీబీఐ కేసు నమోదు చేసింది. చండీగఢ్‌లోని సెక్టార్ 21లో ఒక ఉచ్చును పన్నారు. నిందితుడి మధ్యవర్తి ద్వారా రూ. 8 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ ఉచ్చులో, ఫిర్యాదుదారుడు డీఐజీకి కాల్ చేశాడని, ఆ అధికారి డబ్బు అందుకున్నట్లు అంగీకరించారని, మధ్యవర్తి, ఫిర్యాదుదారుడిని తన కార్యాలయానికి పిలిపించారని సీబీఐ పేర్కొంది. ఆ తర్వాత సీబీఐ బృందం డీఐజీని ఆయన కార్యాలయం నుంచి అరెస్టు చేసింది. ఈ దాడిలో, సిబిఐ డిఐజి ఇళ్ళు, ఇతర ప్రాంగణాల నుండి భారీ మొత్తంలో నగదు, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. వాటిలో దాదాపు రూ. 5 కోట్ల నగదు, 1.5 కిలోల బంగారం, ఆభరణాలు, పంజాబ్‌లోని ఆస్తులకు సంబంధించిన అనేక పత్రాలు, మెర్సిడెస్, ఆడి కార్లు, 22 ఖరీదైన గడియారాలు ఉన్నాయి. విదేశీ మద్యం సీసాలు, తుపాకులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, ఇల్లు, ఇంటి ఆవరణ నుండి లాకర్ కీలు, 40 లీటర్ల విదేశీ మద్యం బాటిళ్లు, డబుల్ బ్యారెల్ గన్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తి నుండి 2.1 మిలియన్ల రూపాయల నగదును కూడా సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అక్టోబర్ 17న కోర్టులో హాజరుపరుస్తామని సీబీఐ అధికారులు తెలిపారు. మరిన్ని సోదాలు, దర్యాప్తులు కొనసాగుతున్నాయని సీబీఐ పేర్కొంది.

## అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్

ముంబై, అక్టోబరు 17, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసం మీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరు మీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లో ఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా వ? భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ . మీరు దీనిని భారతీయ రూపాయి డిజిటల్ అవతార్ అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకు యాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు. ఈ యాప్‌ల లోమిమ్మల్ని మీరు నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఏదైనా వ్యక్తి లేదా వ్యాపారానికి డబ్బు చెల్లించగలరు. ఈ ఫీచర్ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## అపార్ట్ మెంట్ వద్దనుకుంటున్నారోచ్

హైదరాబాద్, అక్టోబరు 17,కాస్త దూరంగా పోయి అయినా ఇండిపెండెంట్ ఇళ్లే కొనాలనుకునేవారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారి కోసం హయత్ నగర్ హాట్ ఫేవరేట్ గా మారింది. చిన్న బిల్డర్లు 100 చదరపు గజం నుంచి 300 చదరపు గజాల వరకు ఇళ్లను నిర్మిస్తున్నారు, ధరలు ?45 లక్షల నుంచి ?1 కోటి వరకు చెబుతున్నారు. హయత్‌నగర్ చుట్టూ రెసిడెన్షియల్ ప్లాట్లు ఇంకా అందుబాటులో ధరల్లోనే ఉన్నాయి, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చదరపు గజానికి ?35,000 నుంచి ?50,000 వరకు. పెద్ద అంబర్‌పేట్‌లో ?32,000 నుంచి ?54,000 వరకు, పసుమాముల , తట్టి అన్నారంలో ?42,000 నుంచి ?60,000 వరకు ధరలు ఉన్నట్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చెబుతున్నారు.హయత్‌నగర్ సమీపంలో భూమి ధరలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఎకరానికి ?3-4.5 కోట్లు, కొంచెం లోపల ?2-3 కోట్లు. రియల్ ఎస్టేట్ నిపుణులు, రీజియనల్ రింగ్ రోడ్ మరియు రింగ్ రైల్ వంటి అవసర సదుపాయాలు మొదలైన తర్వాత భూమి మరియు రెసిడెన్షియల్ ప్లాట్ ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అపార్టుమెంట్లు కూడా విరివిగా నిర్మిస్తున్నారు. చదరపు అడుగుకు ?3,400 నుంచి ?4,200 వరకు. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?45 లక్షల నుంచి ?52 లక్షలు. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?55 లక్షల నుంచి ?65 లక్షలు. రామోజీ ఫిల్మ్ సిటీ చుట్టూ కొన్ని డెవలపర్లు విల్లాలు నిర్మిస్తున్నారు. హయత్‌నగర్‌కు ఔటర్ రింగ్ రోడ్, విజయవాడ జాతీయ రహదారి ద్వారా మెరుగైన కనెక్టివిటీ ఉంది. సమీపంలో రామోజీ ఫిల్మ్ సిటీ, సంఘి టెంపుల్, మౌంట్ ఓపెరా వంటి ఆకర్షణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ , ఫార్మా కాలేజీలు ఉన్నాయి. రీజినల్ రింగ్ రోడ్ , రీజియనల్ రింగ్ రైల్ ప్రాజెక్టులు హయత్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాయి. హయత్‌నగర్‌లో చాలా మంది కొనుగోలుదారులు ప్రాపర్టీలను ఇన్వెస్ట్‌మెంట్ పరంగా కొంటున్నారు.

## నందినగర్ లో వార్ రూమ్..

హైదరాబాద్, అక్టోబరు 17, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బిఆరెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో గెలవాలని బీఆరెస్ వార్ రూమ్ నుంచి నేతలకు, ఇన్చార్జీలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. వార్ రూమ్ నుంచి ఎవరెవరు మానిటరింగ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న ఇన్చార్జీలకు ఇచ్చిన టాస్క్ ఏంటి..? జూబ్లీహిల్స్‌లో కారు ప్రచార వ్యూహంపై.. ప్రత్యేక కథనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార వ్యూహాలను అక్కడి నుంచే అమలు చేస్తూ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు ఒక ఇన్చార్జిని ఇప్పటికే నియమించిన పార్టీ.. మరో 55 మంది ఇన్చార్జిలను బూతుల వారిగా నియమించింది.55 మంది ఇన్చార్జిలతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు సైతం తరలివచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లి ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లకపోతే ఓటర్లకు, లీడర్లకు మధ్య గ్యాప్ ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి స్థానిక కేడర్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ వాళ్లతో ప్రచారం చేసేలా షెడ్యూల్ ని ఖరారు చేశారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా.. బస్తీలపై ఎక్కువ దృష్టి పెట్టేలా వ్యూహ రచన చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అయితే ఫార్ములాను అమలు చేసిందో అదే ఫార్ములాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అమలు చేయాలని డిసైడ్ అయింది గులాబీ అధిష్టానం. అందులో భాగంగానే నందినగర్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మహమ్మద్ అలీ, పద్మారావు గౌడ్ వార్ రూమ్ ఇన్చార్జీలుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచార సరళిని, జనాల నాడీని విశ్లేషిస్తూ వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా..కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి గడపకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డ్ లను పంపిణీ చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులకు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనకు తేడా చూపుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

## నెగిటివ్ ప్రచారమే అస్త్రం

హైదరాబాద్, అక్టోబరు 17, హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక బరిలో ప్రధాన పార్టీలన్నీ తమ శక్తిని ప్రదర్శిస్తున్నాయి. నవంబర్ 11న జరగనున్న పోలింగ్ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు మూడురోజుల్లోనే 33 నామినేషన్లు దాఖలు కావడం ఎన్నికల వేడిని స్పష్టంగా చూపిస్తోంది.జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో ఎన్నిక వచ్చింది. ఈసారి బీఆర్ఎస్ మాగంటి సునీతను బరిలో దించింది. అందరికన్నా ముందే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో ముందు ఉంది. పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆమె తరఫున బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ ప్రధాన వ్యూహం.. 'స్థిరత్వం, స్థానిక అభివృద్ధి' అనే అంశాలపై ప్రజల్లో నమ్మకం కల్పించడం. అదే సమయంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రాజకీయ అజెండాను మలచిందిమాజీ ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతున్నారు. నియోజకవర్గంలో యువత, బీసీ వర్గాలపై పెద్దగా దృష్టి పెట్టిన ఆయనకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ బలమైన మద్దతు అందిస్తున్నారు. కాంగ్రెస్ వ్యూహం సులభం.. "భారాస పాలనలో అసమానతలు, అవినీతి, నిరుద్యోగం" అనే అంశాలను ప్రజల ముందుంచి స్వరూప మార్పు అవసరమని ప్రజా ప్రచారం.భారతీయ జనతా పార్టీ నుంచి లంకల దీపక్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ఈసారి జాతీయ నాయకత్వం మద్దతుతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.భాజపా వ్యూహం.. 'రెండు పార్టీల దుర్వినియోగం మధ్య శుభ్రపాలన ప్రత్యామ్నాయం' అనే కథనంపై ఆధారపడి ఉంది. కేంద్రమంత్రులు రాబోయే రోజుల్లో ప్రచార బరిలోకి దిగనున్నట్టు సమాచారం.రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసితులు, నిరుద్యోగులు, బీసీ రిజర్వేషన్ ఉద్యమకారులు కూడా నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరి దాఖలాలు అధికార పక్షాలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య హక్కుల ప్రాతిపదికన వీరి ప్రయత్నం ఈ ఎన్నికను మరింత ఉత్కంఠభరితంగా మార్చుతోంది.కాంగ్రెస్ నకిలీ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ ఓట్లు గత ప్రభుత్వ కాలంలో బీఆర్ఎస్ చేర్చినవే అని కాంగ్రెస్ తిప్పి కొడుతోంది. ఇక బీజేపీ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపిస్తోంది. ఈ మాటల యుద్ధం ప్రస్తుతానికి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో నాయకుల ప్రత్యుత్తరాలు, రోడ్‌షోల్లో హోరెత్తే నినాదాలు ఎన్నిక వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

# మళ్లీ కరీంనగర్ లో వర్గపోరు

కరీంనగర్, అక్టోబరు 17, కరీంనగర్‌లో కాషాయ కుంపటి ? బండి వర్సెస్ ఈటల వర్గపోరు మళ్లీ రగిలింది.హుజురాబాద్ నియోజకవర్గం చుట్టూ కాషాయ రగడ స్థానిక ఎన్నికల్లో బీఫాం ఇష్యూనే రచ్చకు కారణమా..? గతంలో బండిపై పరోక్షంగా ఈటల ఘాటు వ్యాఖ్యలు హుజురాబాద్‌లో ప్రెస్‌మీట్ తర్వాత రాజుకున్న మంటలు తెలంగాణ బీజేపీలో కీలక నేతల మధ్య ఆధిపత్య పోరు మళ్లీ రగులుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం.. ఎంపీ ఈటల రాజేందర్ మధ్య విభేదాలు మరోమారు బయటపడ్డాయి. హుజురాబాద్ పార్టీ నేతల విషయంపై మొదలైన వివాదం రోజురోజుకూ మరింత ముదురుతోంది. హుజురాబాద్‌లో ఆధిపత్యాన్ని నిరూపించుకునే ప్రయత్నంలో ఈటల మాటాల తూటాలు పేలుస్తుంటే.. బండి వర్గం అంతే ధీటుగా కౌంటర్ అటాక్ చేస్తోంది. గతంలోనూ ఈటల, బండి మధ్య పేర్లు ప్రస్తావించకుండా డైలాగ్ వార్ నడిచింది. ఓవైపు రిజర్వేషన్ల పంచాయితీ తేలక.. స్థానిక ఎన్నికలు వాయిదా పడగా.. బండి వర్సెస్ ఈటల వర్గాల తాజా పంచాయితీ పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఇంతకీ ఆ రెండు వర్గాల మధ్య తాజా పొలిటికల్ పంచ్‌లకు రీజనేంటి.. నిన్న, మొన్నటి వరకు స్దానికంగా ఉండే నాయకుల్లో కనిపించిన విభేదాలు ఇప్పుడు నేరుగా ముఖ్య నాయకుల మాటలతో మరింత రంజుగా మారిపోయాయా..? తాజా పరిణామాలు పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. స్దానిక సంస్దల ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ నియోజవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఇన్నేళ్లుగా హుజూరాబాద్ వైపు కన్నెత్తి చూడని ఈటల రాజేందర్.. ఈమధ్య ఉన్నట్టుండీ రావడం.. అందులోనూ బీజేపీ శ్రేణులను, తన అనుచరులను ప్రేమగా పలకరించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈటల హుజురాబాద్ నుంచి మల్కాజిగిరి మకాం మార్చడంతో.. ఆయన ఫాలోయర్స్.. అయోమయంలో పడ్డారు. కారు దిగిన ఆయన కమలదళంలో చేరడంతో.. అప్పటి వరకు ఉన్న అనుచరులకు బీజేపీలో అంతగా ప్రాధాన్యత లేదన్న వాదన లేకపోలేదు. ఈటల మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు సరే.. మా సంగతేంటంటూ ఆయన అనుచరులు ఆవేదన చెందుతున్నారట. ఈటల హుజురాబాద్ రారు.. ఇక్కడి బీజేపీ నాయకులు తమను కలుపుకునిపోరు.. అంటూ వాపోతున్నారట. ఈ నేపథ్యంలో తనను నమ్ముకున్న కేడర్‌కు భరోసా ఇచ్చేందుకు ఈటల తాజాగా హుజురాబాద్ బాట పట్టారు. వరుస పర్యటనలు చేస్తూ అనుచరులకు నేనున్నానంటూ అభయం ఇస్తున్నారు.. తన అనుచరులకు భరోసా ఇవ్వడం అంతా బాగానే ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులకు బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల చేసిన కామెంట్ ఇప్పుడు అగ్గికి ఆజ్యం పోసినట్టయ్యిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య కోల్డ్ వార్ కంటిన్యూ అవుతోందన్న ప్రచారం ఉంది. అలాంటిది ఇప్పుడు ఏకంగా బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ సెగ్మెంట్‌కే వచ్చి.. కరీంనగర్ పార్లమెంట్‌లోఉండే హుజూరాబాద్‌లో పార్టీ బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల అనడం రచ్చగా మారిపోయిందట.

పైగా ఆ మాటలన్న ఈటలను.. బండి సంజయ్ ఈపాటికే సర్వే చేయించారు కదా.. అని జర్నలిస్టులు అడిగితే.." నేనిక్కడ ఇరవై ఐదేళ్ల నుంచి లీడర్‌ని.." అంటూ బండికి తన మార్క్ కౌంటర్ వేశారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు కరీంనగర్ బీజేపీలో కొత్త పంచాయితీకి తెరలేపిందన్న చర్చ జోరందుకుంది ఈటల కామెంట్స్‌కు బండి సంజయ్ వర్గం నుంచి కౌంటర్ అటాక్ కూడా వచ్చిందట."బీఫాంలు ఇచ్చేది వ్యక్తులు కాదు.. బీజేపీ అధిష్టానం" అని స్పష్టం చేస్తోందట బండి వర్గం. గ్రూపులు కట్టి, వర్గాలు విడిపోయేవారి మాట వినే సాంప్రదాయం బీజేపీలో లేదంటూ కూడా కుండబద్దలు కొట్టారు. నిజానికి హై కోర్ట్ స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. ఆ తరవాత హుజురబాద్‌లో ఈటల చేసిన ఈ వ్యాఖ్యలు ఇలా దుమారం రేపుతున్నాయి. అంతా సిద్దమైనప్పటికీ.. ఎన్నికలు ఆగిపోవడంతో స్దానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా బండి వర్సెస్ ఈటల వర్గాల పంచాయితీ.. కరీంనగర్ జిల్లాలో కొత్త పొలిటికల్ హీట్ పెంచిందటవచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో.. ఎవరు ఓడుతారో..? అనే అంశం కంటే .. ఈటల వర్గానికి బీఫాములు వస్తాయా..? లేదంటే బండి సంజయ్ వర్గానికి దక్కుతాయా..? అనే ఆసక్తికర చర్చ మొదలైంది. ఎన్నికల హడావుడికి ప్రస్తుతం బ్రేక్ పడినప్పటికీ, ఈ రెండు వర్గాల మధ్య మొదలైన రగడ.. మరింత హీట్ పెంచుతోందట. మరి హుజూరాబాద్‌లో బీజేపీ టికెట్లు తమ వారికి ఇప్పించుకుని ఈటల పైచేయి సాధిస్తారా..? లేదంటే పార్టీ కోసం పని చేసినవారికి టికెట్లు అంటూ చెబుతున్న సంజయ్ వర్గం.. పైచేయి సాధిస్తుందా..? అనేది చూడాలి. అసలు స్థానిక సంస్థల ఎన్నికల కంటే బండి వర్సెస్ ఈటల వర్గాల అంశమే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిందట.

## రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

హైదరాబాద్, అక్టోబరు 17, అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతున్నాయి?తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్. ఈ క్రమంలోనే కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న మంత్రుల తీరుపై ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి..తీరు మార్చుకోవాలని సూచించారట.మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే..ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకోవాలి కానీ.. మీడియాకెక్కి రచ్చ చేస్తుంటే ప్రభుత్వం పరువు పోతుందని..ఓ సీనియర్ మంత్రి వాపోయినట్లు టాక్. ప్రతిపక్షాల ముందు చులకన కావొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆగ్రహంగా ఉన్నారట. మంత్రులకు అనుమానాలు, అపోహలు ఉంటే..నేరుగా తనతో మాట్లాడొచ్చని..అలా కాకుండా..ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం ఏంటని..క్లాస్ తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.సేమ్ టైమ్ వివాదాస్పద మంత్రులపై యాక్షన్ తప్పదని చెప్పకనే చెప్పారట ముఖ్యమంత్రి. నిత్యం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తూ..ఏదో ఒక వివాదంతో మీడియాకు ఎక్కుతున్న మంత్రులపై వేటు తప్పదని అంటున్నారట.

అందులో భాగంగానే వివాదాస్పద మంత్రుల శాఖలపై సీఎంవో నిఘా పెట్టిందట. ఈ క్రమంలోనే కొండా సురేఖ శాఖలోని ఓఎస్డీని తప్పించారని అంటున్నారు. కాంట్రవర్సీల్లో నిలుస్తున్న మంత్రులను కూడా తప్పించేందుకు కూడా వెనకాడబోమంటున్నారట.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న మిగిలిన మూడు పోస్టులు భర్తీ చేసేప్పుడు..ఇప్పుడున్న క్యాబినెట్ మంత్రుల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయట. అవసరమైతే కొందరు మంత్రులను తప్పించడమో .. లేకపోతే శాఖలను మార్చడమో చేయాలని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని మంత్రులకు సుతిమెత్తంగా సీఎం రేవంత్ వివరించారన్న టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో వినిపిస్తోంది.ఏదేమైనా మంత్రుల ఆధిపత్య పోరు తలనొప్పిగా మారుతుండటంతో పాటు..జనరల్ ఎలక్షన్ రేసు మొదలవుతున్న టైమ్‌లో ఇలాంటి విషయాల్లో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సీఎం రేవంత్ ఫిక్స్ అయ్యారట. మరి ముఖ్యమంత్రి అల్టిమేటంతో అమాత్యుల తీరు మారేనా? లేకపోతే ఇలాగే గ్రూప్‌వార్‌ను కంటిన్యూ చేస్తారా అనేది చూడాలి.

## బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావ్య**

పెద్దపల్లి ,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించిన ప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గాజనావేన సదయ్య, ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ లంక సదయ్యలు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించిన 108 ఎమర్జెన్సీ టీం

**-ప్రయోగాత్మకంగా వైద్య పరికరాల ద్వారా వివరించిన 108 మెడికల్ టెక్నీషియన్స్**

మంథని ,మంథని 108 ఎమర్జెన్సీ టీం ద్వారా శుక్రవారంమంథని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రి సస్టియేషన్) గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఒక వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు ఏ విధంగా సిపిఆర్ చేయాలో ప్రయోగాత్మకంగా వైద్య పరికరాల ద్వారా వివరిస్తూ విశ్లేషించారు. ఎటువంటి పరిస్థితుల్లో 108కి కాల్ చేయాలి 108 లో జరిగే పూర్వ ప్రాథమిక చికిత్స గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తి కోసం 108 కి కాల్ చేసేముందు వారి సంబంధిత వ్యక్తులు ఏ విధంగా వారికి ట్రీట్మెంట్ చేయాలి 108 వచ్చిన తర్వాత ఏ విధంగా చికిత్స చేయడం జరుగుతుంది అనేది క్లుప్తంగా వివరించారు. గతంలో మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన అడిగొప్పుల రాజమ్మ (85) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు ఇంటి అవసరాలనిమిత్తం వినియోగించే డీజిల్ సేవించడంతో గ్రామస్తులు వెంటనే 108 సిబ్బంది సమాచారం అందించారు.ప్రాథమిక చికిత్స అందించిన అనంతరంమెరుగైన చికిత్సల నిమిత్తం గోదావరిఖనిప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించే క్రమంలో వృద్ధురాలికి ఒక్కసారిగా శ్వాసఆగిపోవడంతో వెంటనే సిబ్బంది టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ పేషెంట్ కు సిపిఆర్ అందించి ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటనను విద్యార్థులుకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ వంశీధర్ రెడ్డి, నిమ్మతి శ్రీనివాస్, పైలట్ తోట రాజేందర్ మరియు గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుదాడి సుమలత, ఉపాధ్యాయులు దొంతుల కుమార్,గీట్ల భరత్ రెడ్డి, ఉమా మహేష్, శంకరయ్య, కృష్ణారెడ్డి తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకై బందు పిలుపును విజయవంతం చేయాలి

**పెగడపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్**

పెగడపల్లి (ధర్మపురి) :జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో నేడు తలపెట్టిన బంధును విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం పెగడపల్లి మండల అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్ గురువారం పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు నేడు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల 18న రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా బీసీ కుల బంధువులు బీసీ జనాభా కు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లకు సాధించుకునేందుకు మండలంలోని బీసీ కుల బాంధవులు రాజకీయ పార్టీలకు అతీతంగా బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్లు వ్యతిరేకులు హైకోర్టు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన రావలసిన రిజర్వేషన్ల హక్కులను అడ్డుకుంటున్నారని, బీసీలకు జనాభా ప్రకారం బిసిలు 65 శాతం ఉన్నారని, బిసిలకు 65% రిజర్వేషన్ ఇవ్వాలని బీసీల తరఫున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. మండలంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, వివిధ రంగాల వారు, బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని ఈ సందర్భంగా తెలిపారు

## అనుమానస్పదంగా మృతి చెందిన సనాధుల వివేక్..

**గురుకుల పాఠశాల ఆవరణలో పరిశీలించిన అధికారులు**

హుస్నాబాద్ , హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు, సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తొ కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్‌ఆరు.అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్

విజయవాడ, అక్టోబరు 17, ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ అథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో ఙఖఎ/ఖీఖీ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

## అనంతలో రేమండ్ గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

అనంతపురం, అక్టోబరు 17,ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది. రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి, రూ.695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ.943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి ఏఐ మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ.430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు. ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ.510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది. 1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్లో మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది. 1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి, గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ాఇఓబ , టియర్-ఎ సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ంఖ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు. టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదు?ఇది ంఖ భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

## మాంస విక్రయాలకుకొత్త లైసెన్సింగ్ విధానం

ఏలూరు, అక్టోబరు 17 ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకాస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్ళు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం .సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు.

# సింహపురిలో సైనికుల తగువలాటలు

నెల్లూరు, అక్టోబరు 17, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్‌లందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో

అన్నీ తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇక రాఘవరెడ్డే...

ఒంగోలు, అక్టోబరు 17 ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు. నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

## రాధా... ఎందుకింత బాధ



విజయవాడ, అక్టోబరు 17 బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

విశాఖపట్టణం, అక్టోబరు 17 ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్ధక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు



పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

## నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా దుకాణాల నిర్వహణ

నూజివీడు,నూజివీడు పట్టణంలోని రెండు పెట్రోల్ బంకుల మధ్య బాణాసంచ దుకాణాలు ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వడం వివాదాస్పదమయింది. నూజివీడు పట్టణంలో దీపావళికి బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే పట్టణంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు తిరువూరు వెళ్లే రోడ్డులో రెండు పెట్రోల్ బంకుల మధ్యలో ఉన్న లారీ అసోసియేషన్ ఆఫీస్ లో పెట్టుకుంటామని నిర్వాహకులు తెలిపారు...ఈ విషయంపై గత పది సంవత్సరాల నుండి పట్టణంలోని ప్రజలు ట్రాఫిక్ సమస్య తోపాటు రెండు పెట్రోలు బంకల మధ్యలో ఏర్పాటు చేస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని అనేక ఇబ్బందులు పడుతున్నారు... ప్రతి సంవత్సరం నిర్వాహకులు ఇకనుండి ఇక్కడ పెట్టమని అధికారులకు తెలుపుతూ మభ్యపెడుతున్నారు. అధికారులు బదిలీలపై వెళ్లడంతో నిర్వాహకులు ఆటలు సాగుతున్నాయి. అంతేకాకుండా నిర్వాహకులు లారీ అసోసియేషన్ ప్రాంగణాల ఏర్పాటు చేయడానికి దుకాణదారుల దీంతో అధికారులు మామూలుగా తీసుకుంటూ దుకాణాల ఏర్పాటుకు పర్మిషన్లు ఇస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పర్మినెంట్ షాపులు మూడు ఉండగా వాటిలో కొన్ని దుకాణాలకు పర్మిషన్ రెన్యువల్ చేసుకోవలసి ఉండగా ఇప్పటివరకు కొన్ని షాపులు రెన్యూవల్ చేసుకోలేదని తెలుస్తుంది.. పర్మనెంట్ షాపులలో ఉండాల్సిన దానికంటే అధిక మొత్తంలో బాణాసంచా నిలువ ఉంచినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో కాకుండా ఊరు బయట ఉన్న మార్కెట్ యార్డులో పెడితే ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ప్రజలకు భద్రత ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు.

# ఈ ఆకు గురించి తెలిస్తే షాక్ అవుతారు.. ఆ వ్యాధుల్ని రానివ్వదు..!



మన ఇంటి పరిసరాలు, పొలాల మధ్యే అనేక రకాల ఆయుర్వేద, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు దొరుకుతుంటాయి. చాలా మంది వీటిని పిచ్చి మొక్కలు అని అనుకుంటారు. కానీ వాటిలో చాలా వరకు మొక్కలు ఎన్నో రకాల అనారోగ్య సమస్యలను చెక్ పెడుతుంటాయి. పెద్దవాళ్లు మాత్రమే ఈ మొక్కలను గుర్తించి వాడతారు. ఇప్పటి యువతకు ఈ మొక్కల గురించి అసలు తెలియదు. ఇక తిప్పతీగ పల్లెల్లో ఎక్కడపడితే అక్కడ కనిపిస్తుంటుంది. పొలాల గట్లు, చెట్లపై పాకుతూ ఉంటుంది. పట్టణ శివారుల్లోనూ రోడ్ల పక్కన పొదల్లో ఎక్కువగా కనిపిస్తుందీ తీగ. ఈ తీగ కరోనా సమయంలో బాగా వాడుకలోకి వచ్చింది. కొవిడ్-19 సమయంలో ఈ తిప్పతీగతోనే రోగనిరోధక శక్తిని పెంచుకున్నారు చాలా మంది. తిప్పతీగ ఆకుల్ని మెత్తగా నూరి.. గోలీల్లా ఉండలు చేసి ఉదయం, సాయంత్రం మింగితే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుందని ఆయుర్వేద వైద్యులు సూచనలు చేశారు. ఆ తర్వాత తిప్పతీగనే మందులుగా చేసి ప్రభుత్వం సరఫరా చేసింది. అయితే తిప్పతీగతో ఇతర అనేక రోగాలను తరిమేయవచ్చని వైద్యులు చెబుతున్నారు." తీప్పతీగను కిడ్నీ సంబంధిత వ్యాధులు, మధుమేహం, తల్లుల్లో స్తన్యవృద్ధి సహా అనేక రకాల అనారోగ్యాలు తగ్గించేందుకు వాడొచ్చని వైద్యులు చెబుతున్నారు. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నవారికి తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. తిప్ప తీగను రోజూ వాడుకోవడం చాలా ఉపయోగకరం అని వైద్యులు వివరిస్తున్నారు. అలాగే తిప్పతీగ ఆకుల్ని ఎండబెట్టి వాటిని గ్లాసులో మరిగించి తాగితే క్యాన్సర్, షుగర్ తగ్గుతుందని డాక్టర్లు చెబుతున్నారు.

# చికెన్ ఎముకలు తింటున్నారా? ఏమవుతుందో తెలుసా!



బ్రాయిలర్ చికెన్ చాలామంది ఇష్టంగా తింటారు. అయితే ఈ బ్రాయిలర్ కోళ్లు మాంసం కోసం పెంచే కోళ్లు. వీటిని త్వరగా పెద్ద చేయడానికి వాటికి హార్మోన్లు, యాంటీబయాటిక్స్ తో కూడిన ఇంజక్షన్స్ ఇస్తూ ఉంటారు. అటువంటి బ్రాయిలర్ కోడి మాంసాన్ని తినడం మాత్రమే కాకుండా ఎముకలు కూడా రుచిగా ఉన్నాయని నమిలే వారు ఉంటారు. అయితే అలాంటి వారు ఖచ్చితంగా ఈ విషయాన్ని తెలుసుకోవాలి.బ్రాయిలర్ కోడి ఎముకలతో శరీరానికి హానిబ్రాయిలర్ కోడి ఎముకలు తినడం ఏమాత్రం మంచిది కాదు. అంటే ఇవి వేగంగా పెరగడానికి కావలసిన హార్మోనల్ ఇంజక్షన్స్ ఇవ్వడం వలన, ఆ హార్మోనల్ ఇంజక్షన్ల ప్రభావం వాటి ఎముకల పైన ఉంటుంది. ఎప్పుడైతే బ్రాయిలర్ కోడి తో పాటు ఎముకలు తింటారో అటువంటివారు అనవసరపు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. బ్రాయిలర్ కోడి ఎముకలు మన శరీరానికి హాని చేస్తాయి.కృత్రిమంగా పెంచిన కోళ్ళ ఎముకలు తినడం కారణంగా బరువు విపరీతంగా పెరుగుతుంది. మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.ఇక వీటిలో పోషక విలువలు తక్కువగా ఉండటం వల్ల వీటిని తినడం ఏమాత్రం మంచిది కాదు. బ్రాయిలర్ కోళ్లలో కొవ్వు, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటాయి. చికెన్ ఎముకలను తినడం వల్ల కొన్ని సందర్భాలలో క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం కూడా లేకపోలేదు.చికెన్ ఎముకలతో ఈ సమస్యలు కూడాఈ ఎముకలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. ఈ క్రమంలో పేగులలో అడ్డంకులు లేదా గాయాలకు కారణమవుతుంది. చికెన్ ఎముకలు తినే సమయంలో మరో ప్రమాదం కూడా ఉంటుంది. పొరపాటున గొంతులో ఇరుక్కుపోతే అనవసరమైన ఇబ్బందిని ఎదుర్కోవాల్సి వస్తుంది. కొన్నిసార్లు శ్వాసనాళం లో చికెన్ ముక్క ఇరుక్కుపోయి ప్రాణాలు పోయే సందర్భాలు కూడా ఉంటాయి.రోజుకు రూ.500తో పాటు 15వేలు, ఇంకా రెండు లక్షల లోన్.. వారికి అదిరిపోయే పథకం!బ్రాయిలర్ కోడి ఎముక మంచిది కాదు.. తినొద్దు చాలామంది కోడి ఎముకలలో ఉన్నటువంటి మూలుగను తినడానికి ఇష్టపడతారు. అయితే నాటుకోడి మజ్జ తింటే పర్వాలేదు కానీ, బాయిలర్ కోడి ది మాత్రం పొరపాటున కూడా తినకూడదు కనుక చికెన్ తినాలని భావించేవారు ఎముకలలోని మజ్జ రుచిగా ఉందని తినకండి. అనర్ధాలకు కారణమవుతుంది ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.

# జిమ్‌కి వెళ్లే వారికి అలర్ట్! ప్రొటీన్ పౌడర్లలో విషపూరిత 'సీసం'!!

ఫిట్‌నెస్, బాడీ బిల్డింగ్ లక్ష్యాలతో రోజూ ప్రొటీన్ పౌడర్లు లేదా షేక్‌లు తీసుకునే జిమ్‌కు వెళ్లే వారికి ఓ ఆందోళన కలిగించే వార్త. అమెరికాలో జరిగిన ఓ పరీక్షా నివేదిక ప్రకారం.. మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న అనేక ప్రొటీన్ సప్లిమెంట్లలో ఆరోగ్యానికి హాని కలిగించే విషపూరిత సీసం భారీ స్థాయిలో ఉన్నట్లు తేలింది. అమెరికాలో వినియోగించే అనేక ప్రొటీన్ పౌడర్లు, షేక్‌లలో సీసం వంటి విషపూరిత లోహాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు ఒక తాజా నివేదిక వెల్లడించింది. ఈ ప్రొటీన్ పౌడర్లు లేదా షేక్‌లు దీర్ఘకాలికంగా వినియోగిస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




ఈ నివేదిక జిమ్ కమ్యూనిటీలో ముఖ్యంగా తరచుగా ప్రొటీన్ సప్లిమెంట్లపై ఆధారపడేవారిలో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.'కన్స్యూమర్ రిపోర్ట్స్' అనే సంస్థ అమెరికాలో అత్యధికంగా అమ్ముడవుతున్న 23 ప్రొటీన్ పౌడర్‌లు, రెడీ-టు-డ్రింక్ షేక్‌లను పరీక్షించింది. పరీక్షించిన 23 ఉత్పత్తులలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువ ప్రొటీన్ పౌడర్లలో సంస్థ సిఫార్సు చేసిన రోజువారీ భద్రతా పరిమితి అయిన 0.5 మైక్రోగ్రాముల కంటే ఎక్కువ సీసం నిల్వలు ఉన్నట్లు కనుగొన్నారు. "ప్రొటీన్ సప్లిమెంట్ల కాలుష్యం విస్తృతంగా ఉంది, మేము 15 సంవత్సరాల క్రితం పరీక్షించినప్పటి కంటే పరిస్థితి మరింత దిగజారింది." అని కన్స్యూమర్ రిపోర్ట్స్ ప్రకటించింది. ప్లాంట్-బేస్డ్ ప్రొటీన్లలోనే ఎక్కువ నివేదిక ప్రకారం.. ప్లాంట్-బేస్డ్ (శాకాహార ఆధారిత) ప్రొటీన్ ఉత్పత్తుల్లో పాల ఆధారిత ప్రొటీన్ల కంటే సగటున తొమ్మిది రెట్లు ఎక్కువ సీసం ఉంది.పాల ఆధారిత ప్రొటీన్లలో సీసం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, పరీక్షించిన వాటిలో సగం ఉత్పత్తులు రోజువారీ వినియోగానికి అనుకూలంగా లేవని నివేదిక హెచ్చరించింది.

# శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరగాలంటే.. రోజూ వీటిని తీసుకోండి.. త్వరగా ఫలితం వస్తుంది..!

శరీరంలో అధికంగా కొవ్వు చేరడం అనే సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నూనె పదార్థాలు లేదా జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, మద్యం ఎక్కువగా సేవించడం, శారీరక శ్రమ లేకపోవడం, అతిగా తినడం లేదా ఆలస్యంగా తినడం, రాత్రి పూట సరిగ్గా నిద్రించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి శరీరంలో కొవ్వు అధికంగా చేరుతోంది. దీని వల్ల దీర్ఘకాలంలో అధికంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వంటి వ్యాధులు కూడా వస్తున్నాయి. అలాగే రక్త నాళాల్లో కొవ్వు అధికంగా చేరి కొలెస్ట్రాల్, గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. కనుక శరీరంలో అధికంగా చేరిన కొవ్వును తగ్గించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే కొవ్వును తగ్గించుకునేందుకు రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.బీన్స్, ఓట్స్..శరీరంలోని కొవ్వును కరిగించడంలో బీన్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. రోజూ వీటిని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటుంటే ఫలితం ఉంటుంది. బీన్స్‌ను తినడం వల్ల జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది కొవ్వును కరిగించేందుకు సహాయం చేస్తుంది. బీన్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది.




దీని వల్ల కూడా కొవ్వును కరిగించుకోవచ్చు. ఫైబర్ వల్ల కేవలం శరీరంలో ఉన్న కొవ్వు మాత్రమే కాకుండా పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు సైతం కరిగిపోతుంది. దీంతో సన్నగా నాజూగ్గా మారుతారు. అధిక బరువు సులభంగా తగ్గిపోతారు. రోజూ ఉదయం అల్పాహారంలో భాగంగా ఓట్స్‌ను తింటుండాలి. ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. కొవ్వు కరిగేలా చేస్తుంది. అలాగే షుగర్ ఉన్నవారికి ఓట్స్ ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటిని తింటుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.బ్రోకలీ, బ్రౌన్ రైస్..శరీరంలోని కొవ్వును కరిగించడంలో బ్రోకలీ కూడా సహాయం చేస్తుంది. ఇందులో విటమిన్లు సి, కె, ఎ, బి6లతోపాటు ఫోలేట్, పొటాషియం తదితర పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ బ్రోకలీని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటున్నా ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. అలాగే కొవ్వు కరిగి ఆరోగ్యంగా ఉండాలంటే బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. ఆహారం తక్కువ తినేలా చేస్తుంది. మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలోని కొవ్వు కరుగుతుంది. రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.బాదంపప్పు, గ్రీన్ టీ..కొవ్వు కరిగేందుకు గాను పియర్స్ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు నిల్వలపై ప్రభావం చూపిస్తాయి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరదు. బరువు తగ్గుతారు. అలాగే ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక కొవ్వును కరిగించి అధిక బరువును తగ్గించడంలో నిమ్మకాయలు కూడా పనిచేస్తాయి. రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోజూ బాదంపప్పును గుప్పెడు తీసుకుని నీటిలో నానబెట్టి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బాదంపప్పు మనకు అనేక లాభాలను అందిస్తుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. ఇక ఇందుకు గాను మనం గ్రీన్ టీని కూడా రోజూ తాగవచ్చు. ఇది శరీరంలోని కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. అధిక బరువు తగ్గేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే శరీరంలోని కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

# వివిధ రకాల జుట్టు సమస్యలకు అసలు కొబ్బరినూనెను ఎలా ఉపయోగించాలి..? చిట్కాలు ఏమిటి..?

ప్రస్తుతం చాలా మంది వివిధ రకాల జుట్టు సమస్యలతో సతమతం అవుతున్నారు. జుట్టు రాలిపోవడం, బలహీనంగా మారి చిట్లడం, తలలో దురద అధికంగా ఉండడం, చుండ్రు వంటి జుట్టు సమస్యలు అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. జుట్టు సమస్యలు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కాలుష్యం, ఒత్తిడి, ఆందోళన, పోషకాహార లోపం, థైరాయిడ్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తుంటాయి. అయితే కొబ్బరినూనె వీటికి చక్కని పరిష్కారం చూపిస్తుంది. కానీ కొబ్బరినూనెను జుట్టు సమస్యలకు ఎలా ఉపయోగించాలో చాలా మందికి సరిగ్గా అవగాహన లేదు. చాలా మంది కొబ్బరినూనెను కేవలం జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేస్తారు. అయితే కొబ్బరినూనెను ఇలా వాడకూడదు. భిన్న రకాల జుట్టు సమస్యలకు కొబ్బరినూనెను



పలు విధాలుగా వాడాల్సి ఉంటుంది. అందుకు గాను పలు ఇంటి చిట్కాలను పాటించాలి. ఇవి జుట్టుకు అద్భుతంగా పనిచేస్తాయి. జుట్టు సమస్యలను తగ్గిస్తాయి.కొబ్బరినూనెను వేడి చేసి..కొబ్బరినూనెను 1 లేదా 2 టేబుల్ స్పూన్లను తీసుకుని కాస్త వేడి చేయాలి. దీన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. 30 నిమిషాలపాటు ఆగిన తరువాత తలస్నానం చేయాలి. సమయం ఉందని అనుకుంటే 1 గంట నుంచి 2 గంటల వరకు కూడా వేచి ఉండవచ్చు. లేదా రాత్రి పూట రాసి ఉదయం తలస్నానం చేయవచ్చు. ఇలా కొబ్బరినూనెను రాస్తుంటే శిరోజాలకు ప్రోటీన్లు లభిస్తాయి. పోషణ అంది జుట్టు దృఢంగా మారుతుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. జుట్టు బలహీనంగా మారడం తగ్గుతుంది. జుట్టు చిట్లిపోదు. జుట్టుకు తేమ లభించి పొడిగా మారడం తగ్గుతుంది. జుట్టు కుదుళ్లు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. ఇక చుండ్రు ఉన్నవారు కొబ్బరినూనెను కొద్దిగా తీసుకుని అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి జుట్టుకు పట్టించాలి. 30 నుంచి 60 నిమిషాల పాటు వేచి ఉన్న తరువాత తలస్నానం చేయాలి. ఇలా వారంలో రెండు సార్లు చేస్తుంటే చుండ్రు తొలగిపోతుంది. తలలో ఉండే దురద నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.కలబంద గుజ్జుతో కలిపి..1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనె, 2 టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జును తీసుకుని బాగా కలిపి మిశ్రమంగా చేయాలి. దీన్ని జుట్టుకు రాసి 30 నుంచి 60 నిమిషాల పాటు వేచి ఉండాలి. తరువాత తలస్నానం చేయాలి. ఈ చిట్కాను పాటిస్తుంటే శిరోజాలకు తేమ లభిస్తుంది. జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కుదుళ్ల వద్ద ఉండే దురద తగ్గుతుంది. జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే 2 టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెను తీసుకుని కాస్త వేడి చేసి అందులో 1 టేబుల్ స్పూన్ తేనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. తరువాత 30 నిమిషాలు ఆగి తలస్నానం చేయాలి. ఈ చిట్కాను పాటిస్తుంటే శిరోజాలు దృఢంగా మారుతాయి. జుట్టు చిట్లిపోవడం తగ్గుతుంది. శిరోజాలకు పోషణ లభించి ఆరోగ్యంగా ఉంటాయి.ఇలాంటి నూనె అయితే మంచిది..ఈ విధంగా కొబ్బరినూనెతో పలు చిట్కాలను పాటించడం వల్ల అన్ని రకాల జుట్టు సమస్యలు తగ్గిపోతాయి. శిరోజాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టుకు రక్షణ లభిస్తుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. చుండ్రు, తలలో దురద వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అయితే కొబ్బరినూనె సహజసిద్ధంగా తయారు చేసింది అయితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. వర్జిన్ లేదా ఎక్స్‌ట్రా వర్జిన్ కొబ్బరినూనె అని మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని వాడితే చక్కని ఫలితం లభిస్తుంది. ఇందులో పోషకాలు అధికంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణను అందించి దృఢంగా ఉండేలా చేస్తాయి. కొబ్బరినూనెను ఇలా ఉపయోగిస్తే జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




# 'కింగ్ 100' లో టాలీవుడ్ క్వీన్ స్వీటీ...

: నాగార్జున హీరోగా గత ఏడాది సంక్రాంతికి 'నా సామిరంగ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా తీవ్రంగా నిరాశ పరచడంతో కథల ఎంపిక విషయంలో నాగ్ ఆచితూచి వ్యవహరిస్తున్నాడు. ఆయన చాలా గ్యాప్ తీసుకుని ఈ ఏడాది కుబేరా, కూలీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేరా సినిమాలో నాగార్జున ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమాకు మంచి టాక్ వచ్చింది. అయితే నాగార్జున పాత్ర విషయంలో ఫ్యాన్స్ సంతృప్తిగా లేరని చెప్పాలి. ఇక రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ సినిమాలో నాగార్జున నెగటివ్ రోల్‌లో కనిపించాడు. ఆ పాత్రకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే సినిమా కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆడలేదు. కూలీ సినిమాలో ఏదో మిస్ అయింది అంటూ రివ్యూవర్స్ నెగటివ్ రివ్యూలు ఇచ్చారు. కార్తీక్ దర్శకత్వంలో నాగార్జున 100 సినిమా ఒకానొక సమయంలో ఏడాదిలో మూడు నాలుగు, అంతకు మించి సినిమాలతో వచ్చిన నాగార్జున ఇప్పుడు హీరోగా ఏడాదికి కనీసం ఒక్క సినిమాను సైతం విడుదల చేయక పోవడం అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఎట్టకేలకు నాగార్జున కొత్త సినిమా ప్రారంభం అయింది. తమిళ దర్శకుడు ఆర్ కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను నాగార్జున 100వ సినిమాగా ప్రచారం చేస్తున్నారు. ఈ మైల్ స్టోన్ మూవీని నాగ్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో అఖిల్, నాగ చైతన్య ముఖ్యమైన గెస్ట్ రోల్స్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయం గురించి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇక ఈ సినిమాలో హీరోయిన్స్ గురించి మొదటి నుంచి పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి. తాజాగా మరో ఆసక్తికర పుకారు ఒకటి హీరోయిన్ గురించి రావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నాగార్జున హీరోగా టబు హీరోయిన్ నాగార్జున ఇప్పటికే ఈ 100వ సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. అధికారికంగా ప్రకటన వచ్చేది ఎప్పుడు అని అక్కినేని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న ఈ సినిమా షూటింగ్ లో ఇటీవలే టబు సైతం జాయిన్ అయిందని వార్తలు వస్తున్నాయి.



నాగార్జున, టబు కలయిక అంటే ఫ్యాన్స్ కి పక్కా పైసా వసూల్ అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో టబుతో కలిసి నాగార్జున నటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు మరో హీరోయిన్‌గా అనుష్క ఈ సినిమాలో నటించబోతుంది అనే వార్తలు వస్తున్నాయి. సినిమాలో నాగార్జున డ్యూయల్ రోల్ అనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అదే నిజం అయితే రెండో హీరోయిన్‌గా అనుష్క నటించడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అనుష్క కి నాగార్జున అంటే ప్రత్యేకమైన గౌరవం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అనుష్క హీరోయిన్‌గా నాగార్జున సినిమా ఆ గౌరవంతోనే నాగార్జున 100వ సినిమా కోసం అడిగిన వెంటనే ఓకే చెప్పి ఉంటుందని అంటున్నారు. టాలీవుడ్ క్వీన్‌గా గుర్తింపు దక్కించుకున్న స్వీటీ అనుష్క ఇటీవలే ఘాటీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. అయినా కూడా నాగార్జున సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. ఈ మధ్య లేడీ ఓరియంటెడ్ సినిమాలు ఎక్కువ చేస్తున్న అనుష్క ఇప్పుడు నాగార్జునకు జోడీగా నటించేందుకు ఓకే చెప్పడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నాగార్జున 100వ సినిమా అంటే చాలా స్పెషల్ మూవీగా ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో అనుష్క సైతం ఈ సినిమాలో ఉండటంతో అంచనాలు మరింతగా పెరిగాయి.

# బిగ్ బాస్ బాహుబలి సుమన్ శెట్టి.. సోషల్ మీడియా వైరల్..!



బిగ్ బాస్ సీజన్ 9లో ఆరో వారం కెప్టెన్సీ ఫైట్ చాలా గట్టిగానే జరుగుతుంది. ఈసారి వైల్డ్ కార్డ్స్ నుంచి పోటీ వచ్చే సరికి పాత హౌస్ మెట్స్ పోరాడక తప్పలేదు. ఐతే ఈరోజు బిగ్ బాస్ సీజన్ 9 ఇంటి కెప్టెన్ డిక్లేర్ అవుతున్నాడు. ఐతే ఆల్రెడీ సోషల్ మీడియాలో కెప్టెన్ ఎవరన్నది రివీల్ అయ్యింది. అంతేకాదు కెప్టెన్సీ ప్రమాణస్వీకారం వీడియో వైరల్ అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 9లో ఆరో వారం లో కెప్టెన్ గా ఒకరు కాదు ఇద్దరు కంటెస్టెంట్స్ అయ్యారు. బిగ్ బాస్ హిస్టరీలోనే ఇలా ఇద్దరు కంటెస్టెంట్స్ కెప్టెన్ గా.. బిగ్ బాస్ హిస్టరీలోనే ఇలా ఇద్దరు కంటెస్టెంట్స్ కెప్టెన్ గా చేయడం ఇదే తొలిసారి. సీజన్ 9లో ఈ వారం కెప్టెన్సీ టాస్క్ లో సుమన్ శెట్టి ఒక కెప్టెన్ గా ఎంపిక కాగా మరోపక్క నిఖిల్, గౌరవ్ లలో సాండ్ టాస్క్ లో గౌరవ్ గెలిచి అతను కూడా కెప్టెన్ అయ్యాడు. సో ఈ వారం ఇద్దరు కెప్టెన్స్ హౌస్ ని నడిపిస్తారన్నమాట. ఐతే సుమన్ తో గౌరవ్ కెప్టెన్సీ షేర్ చేసుకోవడం ఆసక్తి కలిగిస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9లో మొన్నటిదాకా కంటెస్టెంట్ గా కూడా చాలా వెనకపడి ఉన్న సుమన్ శెట్టి ఈ వారం కెప్టెన్ గా గెలిచాడు. కెప్టెన్ అయిన తర్వాత సుమన్ శెట్టి ప్రమాణ స్వీకారం చేశాడు. అధ్యక్షా నేను కెప్టెన్ అయ్యాను.. నిజం గా నిజాయితీగా ఉంటా అని ప్రమాణం చేశాడు. సుమన్ శెట్టి ఈ ఓత్ సీన్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. వెంటనే కళ్యాణ్, రాము వచ్చి సుమన్ శెట్టిని తమ భుజాన ఎత్తుకున్నారు. దివ్య, రాము డేంజర్ జోన్ లోకి.. తప్పకుండా సుమన్ శెట్టికి ఈ ఎపిసోడ్ మంచి హై ఇస్తుందని చెప్పొచ్చు. అంతేకాదు కెప్టెన్సీ షేరింగ్ అన్నది కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంది. ఆల్రెడీ ఈ వారం సుమన్ శెట్టి నామినేషన్స్ లో ఉన్నాడు. అతను కాకుండా దివ్య, రాము డేంజర్ జోన్ లోకి వెళ్లే ఛాన్స్ ఉంది. బిగ్ బాస్ సీజన్ 9లో వైల్డ్ కార్డ్స్ వచ్చిన తర్వాత ఆట మారిపోయింది. గురువారం ఎపిసోడ్ లో రమ్యకు ఉన్న స్పెషల్ పవర్ ద్వారా ఆమె చాలా ఎక్కువ ఐటమ్స్ బిగ్ బాస్ ని అడిగి తెప్పించుకోగా ఆ ఫుడ్ అంతా తినడానికి ఇబ్బంది పడింది. ఐతే ఫుడ్ వేస్ట్ చేస్తున్న కారణంగా రమ్యకి ఇచ్చిన స్పెషల్ పవర్ క్యాన్సిల్ చేశాడు బిగ్ బాస్. ఇక హౌస్ లో స్ట్రాంగ్ గా ఉండాలి అసలు ఎమోషన్ అవ్వొద్దు.. ఏడవడం జరగొద్దు అని తనూజకి చెప్పిన అయేషా కూడా కెప్టెన్సీ టాస్క్ లో ఓడినందుకు ఏడ్చేసింది. ఆమె బయట చూసి వచ్చి తనూజా ఏడవడం నచ్చలేదని చెప్పి వచ్చిన నాలుగో రోజే రెండు మూడుసార్లు ఎమోషనల్ అయ్యిందని ఆడియన్స్ అనుకుంటున్నారు.

# తండ్రి అయ్యాక లుక్ మార్చిన మెగాహీరో

: మెగా హీరో వరుణ్ తేజ్ సినిమాల పరంగా కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. అయితే వ్యక్తిగతంగా మాత్రం ఆయన ప్రేమించిన అమ్మాయిని వివాహం చేసుకుని వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉన్నాడు. ఇటీవలే తండ్రి అయిన వరుణ్ తేజ్ పూర్వ ఉత్తేజంతో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. గత నెలలో వరుణ్ తేజ్ భార్య లావణ్య త్రిపాఠి కొడుకుకు జన్మనిచ్చింది. ఇటీవలే దసరా సందర్భంగా వరుణ్ తేజ్ దంపతులు తమ కొడుకుకి వాయువ్ తేజ్ కొణిదెల అనే పేరు పెట్టారు. కొడుకు పుట్టిన సమయంలో సినిమాలకు బ్రేక్ తీసుకున్న వరుణ్ తేజ్ తిరిగి షూటింగ్‌కు హాజరు కాబోతున్నాడు. తన తదుపరి సినిమాకు సంబంధించిన పనులతో, రాబోయే సినిమాల కోసం స్క్రిప్ట్ వింటూ వరుణ్ తేజ్ బిజీ బిజీ అయ్యాడు. ఈ సమయంలో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ పోటో వైరల్ అవుతోంది. వరుణ్ తేజ్ స్టైలిష్ లుక్ వైరల్ సాధారణంగానే వరుణ్ తేజ్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తూ ఉంటాడు. ఈసారి అంతకు మించి అన్నట్లుగా వరుణ్ తేజ్ అల్ట్రా మోడ్రన్ లుక్‌లో కనిపిస్తున్నాయి. క్లోజప్‌లో వరుణ్ తేజ్ ఏకంగా బాలీవుడ్, హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాడంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. గుబురు గడ్డం, మీసాలు, పెరిగిన జుట్టు, స్టైలిష్ గాగుల్స్, అంతకు మించి స్టైలిష్ ఔట్ ఫిట్‌లో వరుణ్ తేజ్‌ను చూస్తూ ఉంటే అలాగే చూస్తూ ఉండాలి అనిపిస్తుందని మెగా అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగానే వరుణ్ తేజ్ సోషల్ మీడియాలో చాలా అరుదుగా పోస్ట్ చేస్తూ ఉంటాడు. అప్పుడప్పుడు ఇలాంటి ఫోటోలు షేర్ చేసిన సమయంలో మెగా ఫ్యాన్స్ తెగ లైక్ చేయడంతో పాటు కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలో వరుణ్ లుక్ ఇలా ఉంటే బాగుంటుందని చాలా మంది అంటున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ప్రస్తుతం వరుణ్ తేజ్ 15వ సినిమా రూపొందుతోంది. ఆ సినిమా తో వరుణ్ తేజ్ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వస్తారని తెలుస్తోంది. ఇప్పటికే పలు టైటిల్స్‌ను పరిశీలించిన మేకర్స్ త్వరలోనే ఒక టైటిల్‌ను కన్ఫర్మ్ చేసి, విడుదల తేదీ విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట షూటింగ్ ప్రారంభించిన సమయంలో సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేయాలని అనుకున్నారని, కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తోందని మేకర్స్ చెబుతున్నారు. సినిమా కథ అనుసారం ఎక్కువ శాతం షూటింగ్ విదేశాల్లో చేస్తున్నారు. అందుకు కారణం ఏంటి అనేది సినిమా చూస్తే అర్థం అవుతుందని మేకర్స్ అంటున్నారు. మేర్లపాక గాంధీ గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. మట్కా సినిమాతోనూ నిరాశే గత సంవత్సరం వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆపరేషన్ వాలెంటైన్, మట్కా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఆ రెండు సినిమాలు కమర్షియల్‌గా నిరాశనే మిగిల్చాయి. కానీ మట్కా సినిమాలో వరుణ్ తేజ్ నటనకు మంచి మార్కులు దక్కాయి. ముఖ్యంగా ఆయన గెటప్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు అంటూ అభినందనలు దక్కించుకున్నాడు. మట్కా సినిమా మంచి కంటెంట్ ఉన్న సినిమా అని, ప్రేక్షకులు ఎందుకు తిరస్కరించారో అంటూ చాలా మంది మెగా ఫ్యాన్స్ మాట్లాడుతూ ఉంటారు. వరుణ్ తేజ్ కమర్షియల్ హిట్ కొట్టి చాలా కాలం అయింది. మరి మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాతో అయినా విజయాన్ని సొంతం చేసుకుంటాడా అనేది చూడాలి. ప్రస్తుతానికి ఈ సినిమా కీలక సన్నివేశాల చిత్రీకరణ దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే సినిమా నుంచి టీజర్ విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు.





# కృతి శెట్టి బాలీవుడ్ డెబ్యూ లేనట్లేనా? ఏం జరిగింది?

: యంగ్ బ్యూటీ కృతి శెట్టి గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో సౌత్ లో స్టార్ హీరోయిన్ గా మంచి క్రేజ్ సంపాదించుకుందనే చెప్పాలి. డెబ్యూ మూవీ ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ వచ్చాయి. తెలుగులో ఉప్పెన తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ తో మంచి హిట్స్ సొంతమయ్యాయి. కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి.. అక్కడ కూడా మంచి మార్కెట్ సంపాదించుకుంది. అలా సూపర్ యాక్టింగ్ తో పాటు అందం, సహజమైన ఎక్స్ప్రెషన్స్ తో కృతి దక్షిణాదిలో బలమైన ఫ్యాన్ బేస్ ను దక్కించుకున్న అమ్మడు.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుందని ఇటీవల వార్తలు వచ్చాయి. డెబ్యూ మూవీ ఫిక్స్ కూడా అయినట్లు టాక్ వినిపించింది. . బీ టౌన్ ప్రముఖ నటుడు గోవింద కుమారుడు యశ్వర్ధన్ అహూజా డెబ్యూ మూవీతోనే కృతి శెట్టి బాలీవుడ్ డెబ్యూ ఇవ్వనుందని వార్తలు వచ్చాయి. డబుల్ డెబ్యూ ప్రాజెక్ట్ గా రూపొందుతున్న ఆ సినిమాకు సాజిద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారని తెలిసింది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ నిర్మిస్తుందని ప్రచారం జరిగింది. అంతే కాదు ఆ సినిమా సౌత్ సినీ ఇండస్ట్రీలో సూపర్ హిట్ అయిన ఓ చిత్రానికి రీమేక్ గా తెరకెక్కనుందని టాక్ వినిపించింది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ ప్రాజెక్టు నుంచి హీరోయిన్ గా కృతి శెట్టి తప్పుకున్నట్లు తెలుస్తోంది.



దీంతో ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. నిజానికి.. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ బేబీని బాలీవుడ్ లో రీమేక్ చేసేందుకు హీరోయిన్ గా కృతి శెట్టిని అప్పట్లో ఫిక్స్ చేశారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇప్పుడు యశ్వర్ధన్ అహూజా సరసన నటిస్తుందని వార్తలు రాగా.. ఆమెనే తప్పుకుంది. అసలేం ఏం జరిగిందోనని మాట్లాడుకుంటున్నారు. కృతి శెట్టి.. బాలీవుడ్ లో ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. మూవీ టీమ్ కు.. హీరోయిన్ కు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయేమోనని అభిప్రాయపడుతున్నారు. అయినా ఏం జరిగిందో వాళ్లకే తెలియాలి. ఇప్పుడు యశ్వర్ధన్ అహూజా మాత్రం డెబ్యూ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన సరసన హీరోయిన్ గా కృతి స్థానంలో మరొకరిని మేకర్స్ సెలెక్ట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. మరేం జరిగిందో ఏంటో.

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ ట్రామా దినోత్సవం (వరల్డ్ ట్రామా డే)

కాకినాడ అక్టోబర్ 17 స్థానిక రామారావుపేట వద్ద ఉన్న శ్రీ బాల త్రిపుర సుందరి ఆసుపత్రిలో శాస్త్రచికిత్స వైద్య నిపుణులు డాక్టర్ సిరిగినీడి వీరభద్రరావు చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి,దంత వైద్య నిపుణులు, డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రపంచ ట్రామా దినోత్సవం అనేది గాయాల నివారణ మరియు గాయపడిన వారికి సకాలంలో చికిత్స, సంరక్షణ అందించడం యొక్క ఆవశ్యకత గురించి అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఒక ముఖ్యమైన దినోత్సవం అని, ప్రతి సంవత్సరం అక్టోబరు 17న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని,2011లో ట్రామా అసోసియేషన్ ఆఫ్ ఇండియా ద్వారా న్యూఢిల్లీలో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని పాటించారని,. రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాల పెరుగుతున్న సంఖ్య దీనికి ముఖ్య ప్రేరణగా ఉందని, గాయాల వల్ల సంభవించే మరణాలు మరియు వైకల్యాలను తగ్గించడం,బాధిత వ్యక్తులకు మద్దతుగా నిలబడటం,సమర్థవంతమైన ట్రామా కేర్ వ్యవస్థల ఆవశ్యకతను తెలియజేయడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు . ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని కోరారు. డాక్టర్ సిరిగినీడి వీరభద్రరావు మాట్లాడుతూ రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలు (ప్రపంచవ్యాప్తంగా ప్రధాన కారణం)కింద పడిపోవడం (ముఖ్యంగా వృద్ధులు మరియు పిల్లల్లో)కాలిన గాయాలు, అగ్ని ప్రమాదాలు,హింస, దాడిపని ప్రదేశంలో ప్రమాదాలు,ప్రకృతి వైపరీత్యాలుట్రామా కి కారణం అని, సకాలంలో, అత్యవసర చికిత్స అందించడం ద్వారా ట్రామా మరణాలను మరియు దీర్ఘకాలిక వైకల్యాలను గణనీయంగా తగ్గించవచ్చని,ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను (గోల్డెన్ అవర్)అత్యంత కీలకమైన సమయంగా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని,ప్రథమ చికిత్స లో తీసుకోవలసిన ముఖ్య చర్యలు , వెంటనే అత్యవసర సేవలకు (108 వంటి) కాల్ చేసి, సమాచారాన్ని అందించుట, సహాయం అందించే ముందు, ఆ ప్రాంతం మీకు మరియు బాధితుడికి సురక్షితంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం, తలకు లేదా వెన్నెముకకు గాయాలైనట్లు అనుమానం ఉంటే, మెడను, తలను కదల్చకుండా స్థిరంగా ఉంచాలని,బాధితుడు శ్వాస తీసుకుంటున్నారా మరియు స్పృహలో ఉన్నారా లేదా అని తనిఖీ చేయటం, తీవ్ర రక్తస్రావం అవుతుంటే, శుభ్రమైన గుడ్డ లేదా బ్యాండేజీతో గట్టిగా నొక్కడం ద్వారా రక్తస్రావాన్ని నియంత్రించడం వంటి ప్రాథమిక చికిత్స చేసి, అనంతరం ఆసుపత్రికి తరలించాలని కోరారు ఈ కార్యక్రమంలో చక్రవర్తి, కాకినాడ ఐడిఏ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు



# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిమని అరెస్టు చేయాలి ఎమ్మార్పీఎస్

కాకినాడ అక్టోబర్ 17పిఠాపురం తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ ఎమ్మార్వోకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామిక వాదుల ంగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి. ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా అక్టోబర్ 7, 2025 రోజున భారత సుప్రీం కోర్టు ప్రధాన



న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులనుగ్ర్భాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి. అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని అన్నారు.

# మీడియాపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టుల ధర్నా



కాకినాడ అక్టోబర్ 27 సాక్షి ప్రధాన కార్యాలయం హైదరాబాదులోనూ నెల్లూరులోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కాకినాడ నగర జర్నలిస్టులు శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు సీనియర్ జర్నలిస్టులు శివన్నారాయణ రెడ్డి, ధురాన్ని, మంగ శివరామకృష్ణ, సాక్షి ఎల్ ఎస్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఎరులే పారుతోందని సాక్షిలో వచ్చిన వార్త పట్ల ప్రభుత్వం ఆగ్రహంతో ఇటువంటి దాడులు చేయిస్తుందని వారు దుయ్యబట్టారు ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు ప్రభుత్వం తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాల తప్ప ఇటువంటి దాడుల వల్ల ప్రజలలో కూటమి ప్రభుత్వం మరింత చులకన అయిపోతుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో నగర జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

చింతలపూడి : అక్టోబర్ 17. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని చింతలపూడి నియోజకవర్గ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఎం ముక్తేశ్వరరావు మాదిగ అన్నారు. చింతలపూడి పట్టణంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బి ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని శిక్షించాలని నిరసన కార్యక్రమం నియోజకవర్గ కన్వీనర్ తాళ్లూరి రాజారావు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ విద్యార్థి నాయకులు చౌటపల్లి విజయ్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి దళితులపై దాడినని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆమె అన్నారు. దళితులపై దాడులను అరికట్టాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉప తాసిల్దార్ షకీలా బేగం కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మెస్పీ నాయకులు నక్షత్రం మాదిగ, శెట్టి వారి గూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు గంధం శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ చింతలపూడి మండల కార్యదర్శి మొనూరి సతీష్ మాదిగ, ఎమ్ ఎస్ పి వెంకటాద్రిగూడెం గ్రామ నాయుకులు పింగుల భాస్కరరావు మాదిగ ఎం అర్ పి ఎస్ నాయుకులు ఆదూరి రవికుమార్ మాదిగ వేల్పుల రవివర్మ మాదిగ మొనూరి వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 23వ తేదీ కోటిలింగార్చన కోటి బిల్వార్చన

కాకినాడ అక్టోబర్ 17 పిఠాపురం పట్టణం కోటగుమ్మం సెంటర్లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అతి పవిత్రమైన కార్తీక మాసంలో అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ప్రీత్యర్థం కోటిలింగార్చన కోటి బిల్వార్చన శ్రీ రుద్రయాగ శత చండీయాగ కోటి కుంకుమార్చనలు ఈనెల 23వ తేదీ గురువారం నుండి మూడో తేదీ సోమవారం వరకు ప్రతిరోజు ద్విభాష్యం కుమార సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు శ్రీ లక్ష్మీ గణపతి పూజ,మహన్యాస పారాయణ,సహస్ర లింగార్చన, చండీ సప్తశతి పారాయణ, కాశీ విశ్వేశ్వర స్వామి వారికి 10 లక్షల బిల్వర్చన,అన్నపూర్ణ దేవికి లక్ష కుంకుమార్చనలు,రుద్ర పారాయణ మృత్యుంజయ రుద్ర హోమం, చండీ హోమం, కుమారి పూజ సుహాసిని పూజ మొదలగు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు 1501 ఒక రూపాయి చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, అలాగే 11111 రూపాయలు చెల్లించి సర్వసేవాదారులుగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని ద్విభాష్యం కుమార సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు.



# విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

కాకినాడ అక్టోబర్ 17 ప్రభుత్వం పాఠశాలలో క్రీడలు అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, ముఖ్యంగా పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థు లు ఉన్నతిసాధించాలని స్థానిక వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు , ఎంఈఓ లు వై శివరామకృష్ణయ్య పి పుల్లయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పీఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ లో పీఎం శ్రీ నిధుల నుండి ఏర్పాటుచేసిన మినీ జిమ్ ను నెట్ బాల్ కోర్టులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యం లో మినీ జిమ్ ను కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు ప్రారంభించగా , స్పోర్ట్స్ మెటీరియల్ రూమ్ ను ఎస్ ఎం సి చైర్మన్ అక్కిన చక్రధర్, నెట్ బాల్ కోర్టును కూటమినాయకులు జనసేనతరపున సరోజ వాసు, అడబాల కుమారస్వామి లు ప్రారంభించారు. ఏం యి ఓ లు మాట్లాడుతూ పి ఏం శ్రీ స్కూల్ లో క్రీడా స్థలాల అభివృద్ధి లాబొరేటరీ ల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని దానిని విద్యార్థులు ఉపయోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల పి. డి. పి. సుధారాణి, ఎస్ ఎం సి చైర్మన్ అక్కిన చక్రధర్,టీచర్లు కే జి భవాని, ఎన్ హరనాథ్, శిరీష , బబిత తదితరులు పాల్గొన్నారు×



# తదేకం ఫౌండేషన్ వారు ఇద్దరు కు కృత్రిమ అవయువాలు దానం

కాకినాడ అక్టోబర్ 17 కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాల మేరకు తదేకం ఫౌండేషన్ వారు ఇద్దరు కు కృత్రిమ అవయువాలు 2,20,000 విలువచేసే పరికరాలు ఏర్పాటు చేశారు స్వగృహం వద్ద ప్రమాదవశాత్తు రెండు కాళ్లు పోగొట్టుకున్న కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట సారిపల్లి శివ జ్యోతి శ్రీ దుర్గ కు మరియు ప్రమాదంలో కరప మండలం నడకుదురు గ్రామం కు చెందిన ముమ్మిడి లక్ష్మణ మూర్తి కి రోడ్డు ప్రమాదంలో ఒక కాలు పోగొట్టుకున్న సందర్భంలో తదేకం ఫౌండేషన్ వారు అందిస్తున్న కృత్రిమ అవయవలను ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తదేకం ఫౌండేషన్ ద్వారా ప్రమాదవశాత్తు అవయవాలు పోగొట్టుకున్న వారికి ఈ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్న ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కృత్రిమ అవయవాల ద్వారా కొంతైనా వారు ఉపశమనం పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.



# బేటీ బచావో-బేటీ పడావోబాలికలను రక్షించుకోవాలి

## జిజిహెచ్ సూపరిండెంట్



కాకినాడ అక్టోబర్ 17 కాకినాడ బాలికల ప్రాధాన్యత గుర్తించి వారిని రక్షించుకోవాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా.లావణ్య కుమారి అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో బాలికా సంరక్షణ అంశంపై బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, ప్రసూతి విభాగంలో ఉన్న మహిళలు, సిబ్బందికి ఆడపిల్లల ప్రాధాన్యతపై విస్తృతమైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమైన లింగ సమానత్వం, తగ్గిపోతున్న ఆడపిల్లల నిష్పత్తి, మరియు లింగ ఆధారిత గర్భనిరోధం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఆడపిల్లల జనన నిష్పత్తి తగ్గిపోతున్నదనే విషయం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఆడపిల్ల పుట్టుకను సంతోషంగా స్వాగతించి, ఆమెకు సమాన హక్కులు, గౌరవం, విద్యా అవకాశాలు ఇవ్వడం మనందరి బాధ్యతని, సమాజ అభివృద్ధి మహిళా సాధికారత ద్వారానే సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎమ్వో డా.మెహర్ కుమార్, గైనకాలజీ విభాగాధిపతి డా.అనురాగమయి, నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్-1కల్పనా మౌళి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# 26వ ప్రజాదర్బార్ కు పోటెత్తిన అర్జిదారులు.

కాకినాడ అక్టోబర్ 17 ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు శుక్రవారం అర్జిదారులు పోటెత్తారు. సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలో గల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో శుక్రవారం జరిగిన 26వ ప్రజా దర్బార్ లో ఉద్యోగ-ఉపాధి అవకాశాలు, ఇల్లు స్థలాలు, డ్రైనేజీ నిర్మాణం,సీఎం రిలీఫ్ ఫండ్, వైద్య సహాయం,బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లో పేరు మార్పులు-చేర్పులు, పింఛన్లు, వంటి అంశాలపై మొత్తం 29 వినతులు అందాయి. వాటిలో పలు సమస్యలు వెంటనే పరిష్కరించగా, మిగతావి సంబంధిత అధికారులకు పంపి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించామని కార్యాలయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వినిపించి, వెంటనే పరిష్కారం పొందుతున్నారని, ముఖ్యంగా నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్ , శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చెప్పడి వెంకటేశ్వర్లు డి ఆర్ యు సి సభ్యుడు ముత్యాల అనిల్, నాయకులు జున్నూరు బాబ్జి, సిరియాల కొండబాబు, ఐటీడీపీ పాలికా సతీష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి

## షరతలుతో కూడిన అనుమతి ఇచ్చిన ఎసిబి కోర్టు

విజయవాడ,అక్టోబర్17: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఊరట లభించింది. ఈనెల 23వ తేదీ నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు న్యూయార్క్ వెళ్లడానికి షరతులతో కూడిన అనుమతిని విజయవాడ ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. రూ.50,000 విలువచేసే రెండు జామీన్లను కోర్టులో సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. న్యూయార్క్‌లో ఎక్కడ బస చేస్తున్నారనే వివరాలను అందజేయాలని ఆజ్ఞాపించింది న్యాయస్థానం. మిథున్ రెడ్డి ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్లను కోర్టుకు వెంటనే తెలియజేయాలని ఆదేశించింది. మిథున్ రెడ్డి న్యూయార్క్ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే పాస్ పోర్టుని సిట్ అధికారులకు అప్పగించాలని షరతులు విధించింది. న్యూయార్క్ వెళ్లడానికి బుక్ చేసిన విమానం టికెట్ల ఫొటో కాపీలను కోర్టులో సమర్పించాలని విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# టీటీడీ పరకామణి చోరీ కేసుపై హైకోర్టు సీరియస్..

## కోర్టుకు హాజరు కావాలని ఈవోకు ఆదేశాలు



అమరావతి : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో పరకామణి చోరీ కేసు అంశంపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఈనెల 27 న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన టీటీడీ పరకామణి చోరీ కేసుపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక నివేదికను హైకోర్టుకు సమర్పించారు.అయితే ఘటనపై ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని టీటీడీ ఈవోపై హైకోర్టు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేసింది. ఈనెల 27న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరుకావాలని , లేనిపక్షంలో రూ. 20 వేలు జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు టీటీడీ అధికారులు సమయం కోరగా ఈనెల 27కు విచారణ వాయిదా వేసింది.రవికుమార్ అనే ఉద్యోగి పెద్ద ఎత్తున పరకామణిని కొల్లగొట్టారని 2023లో ఫిర్యాదులు వెళ్లాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపకుండానే అప్పటి టీటీడీ అధికారులు లోకాయుక్తతో రాజీ చేయించారు. ప్రస్తుతం తాజాగా పరకామణిలో చోరీ వ్యవహారంపై శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో ఏపీ హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో తిరుమల పరకామణిలో దస్త్రాలను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరల పెంపుదల.. క్లారిటీ ఇచ్చిన టీటీడీ

తిరుమల : శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టీటీడీ చైర్మన్బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతిష్టను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు వార్తలను ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. ఇలాంటి వార్తలు పూర్తి అవాస్తమని, ఆధారాలు లేని వార్తలని ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని స్పష్టం చేశారు.



# 19న శ్రీవారి వివిధ దర్శనాల జనవరి నెల కోటా విడుదల

తిరుమల : 2026 జనవరి నెలకు ( సంబంధించి తిరుమలలో వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలను ఈనెల 19న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ(ఋఅ) అధికారులు వివరించారు. అక్టోబర్ 21న ఉదయం 10 గంటలకు ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఈ టికెట్లు పొందిన వారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని వివరించారు.23న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 23న ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుందని ప్రకటించారు.24న శ్రీవాణి దర్శన కోటా విడుదల24న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను, మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు విడుదల చేస్తామన్నారు.

# మోటార్ వెహికిల్ యాక్ట్ - 2020 ను వెంటనే రద్దు చేయాలి.-సీఐటీయు



ఉండవల్లి ప్రతినిధి అక్టోబర్. 17కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికిల్ చట్టం- 2020 ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరిగిన యూనియన్ రెండవ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకవచ్చిన మోటార్ వెహికల్ చట్టం-2020 వల్ల ప్రభుత్వం చెప్పిన్నట్లు రోడ్ ప్రమాదాలు తగ్గలేదని,ఇంకా పెరిగాయని అన్నారు. వాహనాల రకాలకు అనుగుణంగా ప్రత్యేక రహదారులు ఏర్పాటు చేయకపోవడం,రహదారులను విస్తరంచకుండా,రోడ్ల నాణ్యత పెంచకుండా,కేవలం పెట్టుబడి దారులు, బహుళ జాతుల కంపెనీల జేబులు నింపుకోవడానికి,మోటార్ వెహికిల్ చట్టాన్ని తెచ్చిందని విమర్శించారు.రవాణా రంగం మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజలను దోచుకునేందుకు ఈ చట్టం తెచ్చారని విమర్శించారు.డ్రైవర్ మరణిస్తే 5 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వవలసి ఉండగా, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరవాత పరిహారాలు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని కానీ హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించవలసిన అవసరం లేదని,పెట్టుబడిదారులు, బహుళ జాతి కంపెనీల వాహనాల నుండి వచ్చే నిధులతోనే బోర్డు ను నిర్వహించవచ్చని అన్నారు. రవాణా రంగ కార్మికులు సంఘటీతంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం 18 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఉప్పేర్ నరసింహ,జిల్లా అధ్యక్షులుగా ఓ. వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్దకల్ ఉపాధ్యక్షులుగా పాంటన్న,దేవన్న కార్యదర్శులుగా రంగన్న,శ్రీరాములు కోశాధికారిగా శివ కుమార్, కమిటీ సభ్యులుగా మాలిక్ బాషా,షేక్షావలి, జయన్న, రమేష్ వెంకటేష్ జాహింగిర్,మద్దిలేటి, శ్రీను,స్వాములు,రామకృష్ణ, శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం తీర్మాణాలను రూపొందించుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని నిర్ణయించుకున్నారు. తీర్మాణాలు1.ఆటో డ్రైవర్ లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.2.ఆటో డ్రైవర్ లకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయహాలి.3.ఆటో డ్రైవర్ లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.4.డ్రైవర్ లకు హామీ ఇచ్చిన విదంగా 12000 ఇవ్వాలి.5.నేత, గీత కార్మికుల తరహాలో ఆటో డ్రైవర్ లకు నెలకు 4500 భృతి ఇవ్వాలి.6.విద్యార్హత తో సంబంధం లేకుండా ప్రతి డ్రైవర్ కు లైసెన్స్ ఇవ్వాలి.7.మరణించిన డ్రైవర్ లకు పెండింగ్ లో ఉన్న పరిహారాలు వెంటనే ఇవ్వాలి, పరిహారాన్ని 5 నుండి 10 లక్షలకు పెంచాలి.మహాసభలకు వివిధ మండలాల ఆటో,ట్రాలీ, జీపు,తుఫాన్ డ్రైవర్లు సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకటస్వామి,వివి నరసింహ,వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మద్దిలేటి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు,రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఈదన్న,ప్రముఖ న్యాయవాది లక్ష్మణ్ హాజరయ్యారు.ధన్యవాదాలతో ఓ. వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా.

# ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదల పెన్నిధి..!

## బాధితులకు స్వయంగా ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే



నందికొట్కూరు అక్టోబర్ 17:- నందికొట్కూరు నియోజకవర్గం వివిధ గ్రామాల జబ్బుల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుంది, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కొత్తపల్లి మండలం ముసలిమడుగు,పెద్ద గుమ్మడాపురం,నందికుంట గ్రామాల సీమల రామకృష్ణా రెడ్డి కి 25,000/-రూపాయలు,ఈడిగ సురేంద్ర గౌడ్ కి 1,53,000/- రూపాయలు,కాగుల పద్మావతి కి 84,928/-రూపాయలముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య, స్థానిక నాయకులతో కలిసి ఇంటి దగ్గరకు వెళ్లి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,కన్వీనర్ లింగస్వామి గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ నారాపురెడ్డి,కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి,కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి,స్వామి రెడ్డి,బుచ్చిరెడ్డి, నాగేశ్వరావు,రామిరెడ్డి, మల్లయ్య,అమర్నాథ్, జహురు ల్లా,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాగతం,వీడ్కోలు సందర్భంగా శబరి..శబరి అంటూ ప్రత్యేక పలకరింపుతో భారత ప్రధాన మంత్రి.

## రాష్ట్రంలో గుడ్ వర్కర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

నందికొట్కూరు అక్టోబర్ 17:-కర్నూలులో సూపర్ జీ ఎస్టీ, సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ,శ్రీశైల భ్రమరాంబ,మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం గురువారం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో ఉదయం స్వాగతం సమయంలో, సాయంత్రం వీడ్కోలు సమయంలో శబరి...శబరి అంటూ ప్రత్యేకంగా పలకరింపుతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ఆకర్షణగా విమానాశ్రయంలో నిలిచారు.కర్నూలు పర్యటనలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ప్రధానమంత్రి కీ స్వాగతం పలికే సమయంలో రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, తదితర రాష్ట్ర మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలను, ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిచయం చేసే సమయంలో శబరి ఎక్కడ అంటుండగా ప్రధాని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోదీజీ మీరూ ఎలా ఉన్నారు అంటుండగా సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ అనగానే ప్రధాని మోడీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసు,ఆమె నన్ను పార్లమెంట్ లో పలుమార్లు శ్రీశైలం రమ్మని పిలిచారు. శబరి వల్లే నేను శ్రీశైలం వచ్చాను,శబరి



మీకు నా ఆశీస్సులు అని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని దీవించారు.శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం, శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకొని,కర్నూలు వద్ద సూపర్ జీ ఎస్టీ-సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ విజయవంతం అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వీడ్కోలు పలికే సమయంలో మళ్ళీ ప్రధాని మోడీ శబరి ఎక్కడ అంటూ మంత్రుల తర్వాత నిలిచిన బైరెడ్డి శబరి వద్దకే చేతులు ఊపుతూ ప్రధాని వెళ్లి శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను భక్తి శ్రద్దలతో దర్శనం చేసుకున్నా,శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకున్నా నీకు సంతోషమేనా అంటుండగానే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఎంపీ బైరెడ్డి శబరి గుడ్ వర్కర్ అనగానే ప్రధానమంత్రి మోడీ నాకు తెలుసు, డైనమిక లీడర్ శబరి అంటూ భారత ప్రధానమంత్రి కితాబ్ ఇచ్చారు.

# పీర్ల దర్శనానికి వెళితే... దళితుని పై దాడి.




నందికొట్కూరు అక్టోబర్ 17:-పీర్లకు మొక్కుబడి చెల్లించుకునేందుకు దళితుడు వెళితే దాడి చేసి కులం పేరున దూషించిన దూదేకుల అక్బర్ శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండల పరిధిలోని జలకనూరులో గ్రామంలో పీర్ల పండుగ జరుగుతుండగా ఉత్సవాలు గ్రామంలో కుల మతాలకు అతీతంగా జరుపుకొనుచుండగా అదే గ్రామానికి చెందినదళిత యువకుడు ధన్ రాజు పీర్ల వద్దకు వెళ్లి కాయ కర్పూరం సమర్పించుండగా పీర్ల వద్ద దువా నిర్వహిస్తున్న దూదేకుల అక్బర్ ఆయన కుమారుడు కలిసి కులం పేరున దూషించి పౌరుష పదజాలంతో భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేయడం జరిగిందని మిడుతూరు ఏఎస్ఐ సుబ్బయ్యకు ధనరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసి తమకు జరిగిన అన్యాయాన్ని వినతిపత్రం ద్వారా తెలియజేశారు.అనంతరం మిడ్తూర్ బస్టాండ్ లో మీడియా సమావేశం నిర్వహించి మీడియా ద్వారా సంబంధిత అధికారులకు తమ గోడు వెల్లపుచ్చుకొని మనస్థాపనతో తీవ్ర ఆవేదన చెందారు.

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

## తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం

## 2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం

## భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం

వాషింగ్టన్,అక్టోబర్17: ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com